తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT



ఓ ఇంట్లో అబ్కారీ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించి 896 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్న ఘటన సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ లో జరిగింది.

పటాన్చెరు , డైలీ రిపోర్ట్ ప్రతినిధి

సంపుటి 1 సంచిక :153. ఎడిటర్: దాస శ్రీనివాస్ ప్రచురణ: హైదారాబాద్ సోమవారం 06-01-2025 వెల: 5/రూ.

# ఆ! కలెక్టర్ పై అన్నీ విమర్శలే.!




## నేటికీ జిల్లా కలెక్టర్ గా విధుల్లో చేరి సరిగ్గా ఏడాది పూర్తి కానీ అన్నీ విమర్శలే.!

**తెలంగాణ బ్యూరో/ మహబూబ్ నగర్: జనవరి 05(డైలీ రిపోర్ట్):**

- నేటికీ జిల్లా కలెక్టర్ గా విధుల్లో చేరి సరిగ్గా ఏడాది పూర్తి కానీ అన్నీ విమర్శలే.!
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పై జిల్లా ప్రజలు పూర్తీ అసమ్మతే...!
- జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు ఒక్క ఉద్యోగిని కూడా సస్పెండ్/ సరెండర్ చేసిన దాఖలాలు మచ్చుకైనా లేవు.!
- ప్రజావాణి దరఖాస్తుల్లో పరిష్కరించిన దాఖలాలు శూన్యం.!
- కాళ్లకు చెప్పులరిగే లా తిరిగి తిరిగి వేసారి పోయిన జిల్లా ప్రజలు.!
- ప్రతి పనికి జీవో కావాలని ఉద్యోగులను/అర్జీ దారులను కూడా ఇబ్బంది పెట్టిన సంఘటనలెన్నో.!

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గా తేదీ:04/01/2024.రోజున అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి నేటికి 04/01/2025 సంవత్సర కాలం పూర్తి కావస్తుంది.జిల్లా ప్రజలతో ఇన్ని విమర్శలు ఎదుర్కొన్న కలెక్టర్ కూడా అద్వైత్ కుమార్ సింగ్,కానీ ఏ జిల్లా కలెక్టర్ అయిన ప్రజలతో మమేకమై ప్రజల్లో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం ఏ కలెక్టర్ కైనా ఒక గొప్ప వరంగా భావిస్తారు.కానీ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గా అద్వైత్ కుమార్ సింగ్ విధుల్లో చేరినప్పటి నుండి జిల్లా ప్రజలకు శాపంగా మారిందని జిల్లా ప్రజలు, ఉద్యోగులు,బాహాటంగానే ప్రజలు ఈ కలెక్టర్ ఏ అధికారిక కార్యక్రమానికి వెళ్ళిన రాజకీయ నాయకుల సైతం ఆఖరికి జీవో ఉంటేనే అన్నం తింటారంటూ ఎద్దేవా చేసిన సంఘటనలు ఉన్నాయి.అందుకు నిదర్శనం గత కొన్ని రోజుల క్రితం తొర్రూరు లో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారమే ఇందుకు ఉదాహరణ.ఈ మాట మేము అనడం లేదు,ఎందుకంటే ఇలా జరిగిన సంఘటనలు ఉదాహరణలు కోకొల్లలు,ఒక ఐఏఎస్ (IAS)అంటే అయ్యా ఎస్ లా, మానవతా దృక్పథంతో మీకు నేనున్నానంటు ఒక భరోసా నిస్తూ,బావి భవితకు తను ఆదర్శంగా నిలుస్తూ ఎన్నో సేవలు చేయాల్సిన జిల్లా కలెక్టర్,ప్రజలు ఏ సమస్యతో వచ్చిన తను చిరునవ్వుతో తమ సమస్యను ఆస్వాదించి తీర్చు తారే తప్ప,ఈ కలెక్టర్ లాగా అర్జీ దారుల నుండి అర్జీలను స్వీకరించి అర్జీదారులకు న్యాయం చేసిన సంఘటనలు శూన్యం.ఉదాహరణకు ఒక పేద,మధ్యతరగతి ప్రజలు సమస్యపై పలుమార్లు వినతి పత్రాలు అందజేస్తే సమస్యను పరిష్కరించే దిశగా తన వంతు ఆ ఫిర్యాదు వద్దకు నేరుగా వెళ్లి సమస్యను పరిష్కరించే సహకారం చేసి అర్జీదారు గుండెల్లో హత్తుకుపోయిన కలెక్టర్లు ఎంతోమంది ఉన్నారు.కానీ దరఖాస్తు తీసుకొని ఆ ఆ దరఖాస్తుదారు వెళ్ళిపోయినా అనంతరం,మీ పని మీరు చేసుకోండి చూడొచ్చులే తర్వాత అన్న సంఘటన కోకొలల్లు.కేవలం ఆ దరఖాస్తులపై ఎండార్స్ చేసి వదిలిపెట్టిన సంఘటనలెన్నో.కనీసం ఎంక్వైరీ చేయమని పంపిన దాఖలాలు లేవు.కొంతమంది అధికారులు ఆ దరఖాస్తులను ఏం చేయాలో అర్థం కాక, అర్జీదారులకు సమాధానం చెప్పలేక తలలు పట్టుకొని,గత కొద్ది రోజుల క్రితం ఈ జిల్లా నుంచి ఇతర జిల్లాలకు బదిలీ అయిన సంఘటనలే ఇందుకు నిదర్శనం.జిల్లా సమీకృత కార్యాలయంలో ఏ కార్యాలయం వెల్లిన జిల్లా ప్రజలకు చేదు అనుభవాలే జరిగిన సంఘటనలు ఎన్నో.ప్రతి పనికి జీవో కావాలని అడిగిన కలెక్టర్,జీవోలు తీసుకెళ్లినప్పటికీ,అన్ని సరిగా ఉన్నప్పటికీ తను చేసేది సరైంది ఐనప్పటికీ సందేహపడుతూ,ఇంకా రూల్స్ కావాలి అని అంటూ నెలల తరబడి అధికారులను సైతం సంబంధిత ఫైళ్ళతో తిప్పి పంపిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.జిల్లా అధికారులపై ఎన్నో ఫిర్యాదులు అందిన నేటికీ జిల్లాలో ఏ ఒక్క కార్యాలయం అధికారులను సస్పెండ్/సరెండర్ చేసిన దాఖలాలు శూన్యం.గతంలో పనిచేసిన ఏ కలెక్టర్ అయిన ఒక చిన్న ఫిర్యాదు వస్తే అధికారులపై చర్యలు తీసుకున్న సంఘటనలు ఉన్నాయి. కానీ ఈ జిల్లా కలెక్టర్ స్పందించిన దాఖలాలు శూన్యం.జిల్లా నలుమూలల నుండి మారు మూల గ్రామాల మరియు మండలాల,డివిజన్ అధికారులపై,ప్రజలు,రాజకీయ నాయకులు మరియు కుల సంఘలా నాయకులు,తమ సమస్యల పై ఎన్నో ఫిర్యాదులు అందించినప్పటికీ మచ్చుకైనా జిల్లాలోని అధికారులపై చర్యలు సస్పెండ్ లేదా సరెండర్ చేసిన దాఖలాలు శూన్యం..!



ఆ సంబంధిత కార్యాలయ కమిషనర్లు,ఆయా సంచాలకులు,పై అధికారులే కొంతమందిని ఇప్పటివరకు అందిన ఫిర్యాదులపై సస్పెండ్/సరెండర్ చేసిన దాఖలాలు ఉన్నాయి.జిల్లా కలెక్టర్ గా విధుల్లో చేరిన నాటి నుండి నేటి వరకు కేవలం ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులు మొత్తం 3974. నేరుగా వచ్చినా దరఖాస్తులెన్నో ఉన్నాయి. పూర్తిగా పరిష్కారమైన దరఖాస్తులు మాత్రం శూన్యం,జిల్లా కలెక్టర్ కేవలం కొంత మంది కలెక్టరేట్ ఉద్యోగులు చెప్పిందే వినటం, వారు చెప్పినదే ఫైనల్ చేయటం జరుగుతోంది అని సమాచారం. తన డెసిషన్ కరెక్ట్ అయినప్పటికీ, ఆ ఫైల్ కు సంబందించిన డిపార్ట్మెంట్ అధికారితో కాకుండా,డిపార్ట్మెంట్ తో సంబంధం లేని కలెక్టర్ కార్యాలయ ఒక అధికారికి ఫైల్ ట్రాన్స్ఫర్ చేయటం జరుగుతుంది అని సమాచారం.వేరే డిపార్ట్మెంట్ ఫైల్స్ కూడా ఆ అధికారే చూస్తున్నాడని సమీకృత కార్యాలయ ఉద్యోగులే చర్చించుకోవటం గమనార్హం.అతి త్వరలో ఈ జిల్లా నుంచి కలెక్టర్ బదిలీ అవుతుందంటూ ఉద్యోగ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది.ఇప్పటికే జిల్లా కలెక్టర్ పై అటు రాజకీయ నాయకుల ద్వారా ఇటు ప్రజల ద్వారా రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కి వందల ఫిర్యాదులు అందినట్టు విశ్వసనీయ సమాచారం అతి త్వరలో ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే

తెలుగు దినపత్రిక డైలీ రిపోర్ట్ DAILY REPORT

సోమవారం 06-01-2024


# కీళ్ల నొప్పులు బరించలేక నిద్ర మాత్రలు వేసుకొని మహిళ మృతి

**సంగారెడ్డి రూరల్ , డైలీ రిపోర్ట్: జనవరి 05**



కీళ్ల నొప్పులు బరించలేక నిద్ర మాత్రలు వేసుకొని సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ పరిదిలో ఓ డీ ఎఫ్ కాలనీలో నివసిస్తున్న హోంగార్డు కట్ట క్రిష్ణ భార్య కట్ట ఎల్లమ్మ మృతి. వివరాలు వెల్లడించిన సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ యస్ఐ విజయ్ కుమార్ .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ యస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. తేది: 4. 01. 2025 నాడు మధ్యాహ్నం అందాజ 02:30 గంటల సమయంలో సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ పరిదిలో గల ఓ డి యాఫ్ కాలనీలో నివసిస్తున్న హోంగార్డు కట్ట క్రిష్ణ భార్య కట్ట ఎల్లమ్మ కీళ్ల నొప్పులు బరించలేక నిద్ర మాత్రలు వేసుకొని పడుకోగా కొద్దిసేపటికి అతని భర్త నిద్ర లేపగా లేవలేదు అతను భయపడి అంబులెన్స్ ఫోన్ చేసి పిలిపించుకొని అంబులెన్స్ లో ఓ డీ ఎఫ్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని పోయి చూపించగా అక్కడ డాక్టర్ చూసి అప్పటికే చనిపోయిందని డాక్టర్ తెలిపినారు అని పిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి ని కలిసిన శంకర్ పల్లి కాంగ్రెస్ నాయకులు



శంకర్పల్లి జనవరి 05:(డైలీ రిపోర్ట్):
చేవెళ్ళ మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన శంకర్పల్లి కాంగ్రెస్ నాయకులు రఘునందన్ రెడ్డి మరియు భాస్కర్ రెడ్డి అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వారు అయ్యప్ప ప్రసాదం అందజేశారు.

# ఆత్మ రక్షణకు క్రమశిక్షణకు కరాటేదోహదం..

## నీలం మధు ముదిరాజ్..












### సక్సెస్ శోటోకాన్ కరాటే 8 వ రాష్ట్రస్థాయి పోటీల ప్రారంభోత్సవంలో నీలం

**సంగారెడ్డి బ్యూరో, పటాన్ చెరు, డైలీ రిపోర్ట్: జనవరి 05**

స్వీయ ఆత్మరక్షణకు క్రమశిక్షణకు కరాటే విద్య దోహదం చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.
ఆదివారం సంగారెడ్డి నియోజకవర్గం కంది మండలం ఎద్దుమైలారం గ్రామ పరిధిలోని ఓడిఎఫ్ సారత్ కమ్యూనిటీ హాల్లో నిర్వాహకులు శ్రీనివాస్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8 వ స్టేట్ లెవెల్ సక్సెస్ శోటోకాన్ కరాటే పోటీలను సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు మాట్లాడుతూ యుద్ధకళగా ప్రచారంలోకి వచ్చిన కరాటే వ్యక్తిగత ఆత్మ రక్షణతో పాటు వ్యాయామంగాను పనికొస్తుందన్నారు. మహిళలు తమ రక్షణ కోసం కరాటే ను నేర్చుకోవాలని వారు సూచించారు. కరాటే శిక్షణ అందిస్తూ ఎంతోమంది కరాటే సాధకులను తయారు చేస్తున్న సక్సెస్ షోటోకన్ కరాటే నిర్వాహకులను నీలం అభినందించారు. భవిష్యత్తులో కరాటే యోధులకు పూర్తిస్థాయిలో తన సహాయ సహకారాలు అందిస్తానని నీలం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి రాజు, తలారి ఈశ్వర్, ex సర్పంచ్ మల్లారెడ్డి,మోకిలా వెంకటేష్, రాజు గౌడ్,బాలు,సతీష్, పాండు,గోపాల్, నిర్వాహకులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో యువకుడు మృతి



**శంకర్ పల్లి జనవరి 05:(డైలీ రిపోర్ట్):**

గుండెపోటుతో యువకుడు మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో జరిగింది. సింగాపురం వార్డుకు చెందిన రుద్రారం వెంకట్ కు (27) ఆదివారం మధ్యాహ్నం ఆకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. వెంటనే కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. యువకుడి మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అందరితో కలివిడిగా ఉండే వెంకట్ మృతి చెందడంతో వార్డు ప్రజలు, స్నేహితులు విచారం వ్యక్తం చేశారు. మృతుడికి భార్య, రెండు సంవత్సరాల కూతురు ఉంది.

# శంకర్పల్లిలో ఘనంగా గొల్లకేతమ్మ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బోనాలు



**శంకర్ పల్లి జనవరి 05:(డైలీ రిపోర్ట్):**

గుండెపోటుతో యువకుడు మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో జరిగింది. సింగాపురం వార్డుకు చెందిన రుద్రారం వెంకట్ కు (27) ఆదివారం మధ్యాహ్నం ఆకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. వెంటనే కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. యువకుడి మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అందరితో కలివిడిగా ఉండే వెంకట్ మృతి చెందడంతో వార్డు ప్రజలు, స్నేహితులు విచారం వ్యక్తం చేశారు. మృతుడికి భార్య, రెండు సంవత్సరాల కూతురు ఉంది.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా కె బోల్ సీజన్ 5 బ్రౌచర్ లాంచ్

**యంగ్ ఇండియ కె బోల్ సీజన్ 5 బ్రౌచర్ లాంచ్ కార్యక్రమం లో పాల్గొన్న చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్**



**శంకర్ పల్లి జనవరి 05:(డైలీ రిపోర్ట్):**

కర్మంఘాట్ చల్ల నరసింహారెడ్డి డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయం లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి మరియు యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి, యంగ్ ఇండియా కె బోల్ ఇంచార్జి నీతూ ఉషా కిరణ్ ఆదేశాల మేరకు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి , చేవెళ్ల యూత్ అధ్యక్షుడు మోత్కుపల్లి మహిపాల్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా కె బోల్ సీజన్ 5 బ్రౌచర్ లాంచ్ కర్మంఘాట్ లోని కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా 8 అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులు, జిల్లా డిస్టిక్ కమిటీ సభ్యులు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర స్థాయిలో యువత కోసం ఈ ప్రాజెక్ట్ ఎంతో ప్రాధాన్యం ఉన్నట్లు కార్యక్రమంలో పాల్గొన్న నేతలు తెలిపారు. యంగ్ ఇండియా కె బోల్ సీజన్ 5 ప్రారంభం, యువతకు అవకాశాలు కల్పించేందుకు, సామాజిక బాధ్యతలకు సంబంధించి వారిలో అవగాహన పెంచేందుకు దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం శంకర్పల్లి మండల శాఖ క్యాలెండర్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి



**శంకర్ పల్లి జనవరి 05:(డైలీ రిపోర్ట్):**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం  శంకర్పల్లి మండల క్యాలెండర్ 2025  ఆవిష్కరణ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి  చే ఆవిష్కరించడం జరిగింది .వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న  4డిఎ లను  వెంటనే విడుదల చేయాలి మరియు ఉద్యోగులకు మంచి పిఆర్సి 45% కి తగ్గకుండా అమలు చేయాలి అని చెప్పడం జరిగింది.ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే సీపీఎస్ రద్దు చేసి ఓపిఎస్ ని అమలు చేయాలి,హెల్త్ కార్డ్స్  అన్ని ఆసుపత్రుల్లో పరిమితిలేని చికిత్సని అందించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం చేతుల్లో ఉంది దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి ఈ ప్రభుత్వం.అలాగే ప్రాథమిక ,ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ప్రతి ఉపాధ్యాయునికి ఎమ్మెల్సీ ఓటు హక్కు ఇవ్వాలని ఎమ్మెల్సీ గారు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాశీరావు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సొంటి కొమ్ము జంగయ్య, కవ్వ గూడెం శ్రీను, వెంకటేష్, రాజేందర్ రెడ్డి హరి శంకర్, లక్ష్మారెడ్డి, మాలీస్ శ్రీనివాస్, యాదయ్య తడితరులు  పాల్గొన్నారు.

# తెలంగాణలో సంక్రాంతికి వారం రోజులు సెలవులు

**తెలంగాణ బ్యూరో ,జనవరి 05:(డైలీ రిపోర్ట్):**



తెలంగాణలో సంక్రాంతి సెలవులపై ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది

తెలంగాణలో సంక్రాంతి సెలవులపై ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది స్కూళ్లకు జనవరి 11 నుంచి 17 వరకు, జూనియర్ కాలేజీలకు 11 నుంచి 16 వరకు హాలిడేస్ ప్రకటించింది. పాఠశాలలు తిరిగి జనవరి 18న (శనివారం) తెరుచుకోనున్నాయి

కాగా, అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జనవరి 13 నుంచి సెలవులు ఉండగా తాజాగా రెండు రోజులు ముందుగానే సెలువలు ప్రకటించింది.

# సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



శేరిలింగంపల్లి డైలీ రిపోర్ట్ :
చందానగర్ మాజీ కౌన్సిలర్ సునీత ప్రభాకర రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాతి సందర్భంగాచందానగర్ డివిజన్ పరిధిలోనీ వివిధ కాలని ల లో ముగ్గు ల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతు ముగ్గులు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని, వాటిని కొనసాగించడానికి ఇలాంటి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమం లోమోహన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పార్వతి, సంగీత, మరియు ఆయా కలనిలా అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు

# గిద్దలూరు ఏఎంసీ చైర్మన్ రేసులో 'బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ '!



- కలిసిరానున్న సామాజిక సమీకరణలు
- ఆశావహుల్లో ముందు వరుసలో బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్
- పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన నేతగా బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ పేరు
- గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాలతో విస్తృత సంబంధాలు

**గిద్దలూరు ', డైలీ రిపోర్ట్ బ్యూరో జనవరి 05**

గిద్దలూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి పోటీ తీవ్రంగా మారింది. చైర్మన్ పదవి కోసం పలువురు ఎవరికి వారు తమ ప్రయత్నాల్లో ఉన్నారు. కాగా, చైర్మన్ ఆశావహుల్లో ముందు వరుసలో బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ పేరు వినబడుతోంది.

తెలుగుదేశం పార్టీ గిద్దలూరు లో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిన నిబద్ధ నాయకులు గా బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ మంచి గుర్తింపు ఉంది. ఏండ్లుగా పార్టీలో కొనసాగుతూ.. గిద్దలూరు నియోజకవర్గ పరిధిలో ప్రజలు, వ్యాపారస్తులతో పాటు అన్ని వర్గాల ప్రజానీకంతో విస్తృత సంబంధాలు కలిగిన బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ గిద్దలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో ముందు వరుసలో నిలుస్తున్నారు.

తెలుగుదేశం పార్టీ లో బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ రాజకీయ ప్రస్థానం 4 సర్పంచ్ గా మండల అధ్యక్షునిగా మొదలై.. నాయకుడిగా ఎదిగి.. పార్టీకి విశేష సేవలు అందిస్తున్నారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు విధేయుడుగా, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి నమ్మిన బంటుగా పార్టీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు శ్రేణుల్లో మనోధైర్యాన్ని నింపి.. అధికారం దరిదాపుల్లో లేని సమయంలో పార్టీనే నమ్ముకుని సేవలందించారు. బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ ఆనాటి అధికార పార్టీ వైఎస్సార్ సీపీకి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల్లో చైతన్యాన్ని నింపారు. నియోజకవర్గంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. శ్రేణులకు బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ ఆపన్న హస్తం

టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఆపన్న హస్తం అందిస్తూ.. సొంత డబ్బులతో కార్యక్రమాలను నిర్వహించడంలోనూ వెనకాడ లేదు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలో పార్టీ కార్యక్రమాలను తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ కి సేవలందిస్తున్న బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ , తనకు పార్టీలో ఉన్న విస్తృత అనుభవం పరిజ్ఞానం నేపథ్యంలో గిద్దలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిసింది. చైర్మన్ పదవి రేసులో బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ అభ్యర్థిత్వం ముందు వరుసలో ఉన్నట్టు తెలుస్తోంది. పార్టీకి, ప్రజలకు సేవలందిస్తున్న బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ చైర్మన్ పదవి దాదాపుగా ఖరారు అయిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రేసులో ఉన్న వారిలో బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ అభ్యర్థిత్వం అందరికంటే ముందున్నట్లుగా పార్టీ వర్గాల సమాచారం

# ఓయో సంచలన నిర్ణయం.. ఇకపై పెళ్లి కాని జంటలకు 'నో రూమ్'

పెళ్లి కాని జంటలకు రూమ్ బుకింగ్ లేదంటూ చెక్ ఇన్ పాలసీలో కీలక మార్పులు.ఇకపై యువతీ యువకులు తమ రిలేషన్‌షిప్‌కు సంబంధించి ఐడీ ప్రూఫ్స్ సమర్పించాల్సిందే.సరైన ఐడీ ప్రూఫ్ లేకపోతే బుకింగ్స్ తిరస్కరించే అధికారం.ఈ మేరకు మొదటగా మీరట్‌లోని ఓయో భాగస్వామి హోటల్స్‌లో చెక్ ఇన్ పాలసీ ప్రారంభం

# 30 సంవత్సరాల స్నేహబంధం ఒకటైన వేళ



డైలీ రిపోర్ట్ ప్రతినిధి, మాడుగులపల్లి: నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పరిధిలోని పాములపహాడ్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) లో ఆదివారం 1993-1994 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 30 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకొని ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదివిన బడి పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను గుర్తుంచుకొని వారిని ఘనంగా శాలువలతో సన్మానించి, వారి ఆత్మీయ సమ్మేళనం కి గుర్తుగా జ్ఞాపిక ను బహుకరించారు.సుమారు 50 మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వై నాగిరెడ్డి,పి రవీందర్, ఏ రాజా,ఎస్ నాగయ్య, సిహెచ్ నాగయ్య, ఎన్ అచ్చయ్య, వి యాదగిరి, కే సైదయ్య,ఏ జనార్ధన్,ఎస్ బ్రహ్మచారి, కే సైదులు, కే వెంకటేష్, పి వెంకట్ రెడ్డి, కే జానకి రాములు, ఏ విరయ్య,జె వెంకటరమణ, ఏ పరమేష్, టీ సురేందర్ రెడ్డి, పి వెంకటరమణ,డి సైదులు,ఎస్ జగదీశ్వర్ రెడ్డి,డి లచ్చయ్య, విద్యార్థినిలు ఎస్కే హుస్సేంబి,వై రమాదేవి,వి నాగమణి,వి సైదమ్మ, కే అలివేలు,కే నాగరాణి,ఏ ఉపేంద్ర,కే అనిత, ఆర్ మంజీరా,టీ మాధవి, ఎన్ కవిత,ఎం సైదమ్మ, వి సృజన, ఎం నాగమణి,ఆర్ మంజుల,డి యాదమ్మ,ఏ పుష్పలత,ఎం మాధవి,ఎన్ పద్మ, వి నిర్మల,ఈటీసీ పాల్గొన్నారు..